వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 248 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మార్చి 2025 | వెల : రూ 10/-

# చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా









తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా

## ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో గెలుపు

## ఛేదనలో రోహిత్ శర్మ, శ్రేయస్ మెరుపులు

**దుబాయ్** ప్రజా స్వేచ్ఛ

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చరిత్ర సృష్టించింది. అత్యధిక సార్లు ఈ టైటిల్‌ను సాధించిన జట్టుగా నిలిచింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. సవాల్‌తో కూడిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా.. రోహిత్ శర్మ (76) అర్ధ సెంచరీతో చెలరేగాడు. మిడిల్‌లో శ్రేయస్ అయ్యర్ (48, 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టగా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్, 33 బంతుల్లో 1 ఫోర్లు, 1 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (29, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించటంతో మరో 6 బంతులు ఉండగానే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45) మాయ చేయగా న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251/7 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63, 101 బంతుల్లో 3 ఫోర్లు), మైకల్ బ్రేస-వెల్ (53 నాటౌట్, 40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో మెరిశారు. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిన కివీస్‌కు అంతిమ పోరులోనూ భంగపాటు తప్పలేదు. 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్‌పై రోహిత్‌సేన దుబారులో ప్రతీకారం తీర్చుకుంది!.

### రోహిత్ దంచికొట్టగా..

ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (76) దంచికొట్టాడు. పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టిన రోహిత్ శర్మ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 41 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ (31, 50 బంతుల్లో 1 సిక్స్) రోహిత్‌కు చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి వికెట్‌కు భారత్‌కు 105 పరుగులు జోడించింది. ఇక కివీస్‌కు కష్టమే అనుకున్న తరుణంలో వరుస వికెట్లు భారత్‌ను ఒత్తిడిలో పడేశాయి. విరాట్ కోహ్లి (1), శుభ్‌మన్, రోహిత్ శర్మలు 17 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు.

### ఆదుకున్న శ్రేయస్

కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (48) మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన అయ్యర్.. భారత్‌ను గట్టెక్కించాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన అయ్యర్ 62 బంతుల్లో 48 పరుగులు చేశాడు. అర్ధ సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రవీంద్ర జడేజా (9 నాటౌట్, 6 బంతుల్లో 1 ఫోర్) లాంఛనం ముగించారు. కివీస్ స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్, రచిన్‌లు మెరిసినా.. కీలక పేసర్ మాట్ హెన్రీ లేకపోవటంతో భారత్‌పై ఒత్తిడి పెంచలేకపోయారు. 49 ఓవర్లలోనే 254 పరుగులు చేసిన భారత్ మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.

### స్పిన్ మాయ

తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను భారత్ స్పిన్‌తో ఆడుకుంది. మిడిల్ (11-40) ఓవర్లలో ఏకంగా 30 ఓవర్ల పాటు స్పిన్నర్లను ప్రయోగించిన రోహిత్ శర్మ.. కివీస్ బ్యాటర్లకు ముకుతాడు వేశాడు. 180 బంతుల్లో 4 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ 104 పరుగులే చేసింది. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలు పిచ్ నుంచి లభించిన టర్న్‌తో బ్యాటర్లను తిప్పేశారు. కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో సెమీస్ సెంచరీ హీరోలు రచిన్ రవీంద్ర (37), కేన్ విలియమ్సన్ (11)ను అవుట్ చేసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుణ్ పవర్ ప్లేలో విల్ యంగ్ (15), మిడిల్‌లో గ్లెన్ ఫిలిప్స్ (34)ను సాగనంపాడు. జడేజా సైతం లేథమ్ (14)ను మాయలో పడేశాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన చేసి కివీస్‌ను కట్టడి చేశారు.

### మెరిసిన డార్లీ, బ్రేస్‌వెల్

టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను పవర్‌ప్లే, డెత్ ఓవర్ల పరుగులే రేసులో నిలిపాయి. ఓపెనర్ రచిన్ రవీంద్ర (37) ఆరంభంలో దూకుడుగా ఆడాడు. దీంతో తొలి పది ఓవర్లలో ఆ జట్టు 69 పరుగులు చేసింది. మిడిల్ ఓవర్లలో గ్లెన్ ఫిలిప్స్ (34) మెరువగా.. డార్లీ మిచెల్ (63) అర్ధ సెంచరీతో ఆదుకున్నాడు. ఒక్కో పరుగు జోడించిన మిచెల్ కెరీర్‌లో నెమ్మదైన అర్ధ సెంచరీ బాదాడు. స్పిన్‌ను ఎదుర్కొని 91 బంతుల్లో ఓ ఫోర్‌తో 50 పరుగుల మార్క్ చేరుకున్నాడు. 40 ఓవర్లలో 172/5తో కష్టాల్లో ఉన్న కివీస్‌ను ఆల్‌రౌండర్ మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్) నిలబెట్టాడు. 3 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన బ్రేస్‌వెల్ డెత్ ఓవర్లలో కివీస్‌కు 79 పరుగులు అందించాడు. దీంతో ఆ జట్టు 50 ఓవర్లలో 251/7 పరుగుల మంచి స్కోరు చేయగల్గింది.

### స్కోరు వివరాలు :

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : విల్ యంగ్ (ఎల్బీ) వరుణ్ 15, రచిన్ రవీంద్ర (బి) కుల్దీప్ 37, కేన్ విలియమ్సన్ (సి,బి) కుల్దీప్ 11, డార్లీ మిచెల్ (సి) రోహిత్ (బి) షమి 63, టామ్ లేథమ్ (ఎల్బీ) జడేజా 14, గ్లెన్ ఫిలిప్స్ (బి) వరుణ్ 34, మైకల్ బ్రేస్‌వెల్ నాటౌట్ 53, మిచెల్ శాంట్నర్ (రనౌట్) 8, నాథన్ స్మిత్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు :18, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 251.

-మిగతా 3 లో

వికెట్ల పతనం : 1-57, 2-69, 3-75, 4-108, 5-165, 6-211, 7-239.

బౌలింగ్ : మహ్మద్ షమి 9-0-74-1, హార్దిక్ పాండ్య 3-0-30-0, వరుణ్ చక్రవర్తి 10-0-45-2, కుల్దీప్ యాదవ్ 10-0-40-2, అక్షర్ పటేల్ 8-0-29-0, రవీంద్ర జడేజా 10-0-30-1.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (స్టంప్డ్) లేథమ్ (బి) రచిన్ 76, శుభ్‌మన్ గిల్ (సి) ఫిలిప్స్ (బి) శాంట్నర్ 31, విరాట్ కోహ్లి (ఎల్బీ) బ్రేస్‌వెల్ 1, శ్రేయస్ అయ్యర్ (సి) రచిన్ (బి) శాంట్నర్ 48, అక్షర్ పటేల్ (సి) ఓరౌర్క్ (బి) బ్రేస-వెల్ 29, కెఎల్ రాహుల్ 34 నాటౌట్, హార్దిక్ పాండ్య (సి,బి) జెమీసన్ 19, రవీంద్ర జడేజా నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (49 ఓవర్లలో 6 వికెట్లకు) 254.

వికెట్ల పతనం : 1-105, 2-106, 3-122, 4-183, 5-203, 6-241.

బౌలింగ్ : కైల్ జెమీసన్ 5-0-24-1, విలియం ఓరౌర్క్ 7-0-56-0, నాథన్ స్మిత్ 2-0-22-0, మిచెల్ శాంట్నర్ 10-46-2, రచిన్ రవీంద్ర 10-1-47-1, మైకల్ బ్రేస్‌వెల్ 10-1-28-2, గ్లెన్ ఫిలిప్స్ 5-0-31-0.

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 248 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మార్చి 2025 | వెల : రూ 10/-




# చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా

## చాంపియన్స్ ట్రోఫీకి మూడో ముద్దు

- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో గెలుపు
- ఛేదనలో రోహిత్ శర్మ, శ్రేయస్ మెరుపులు

దుబాయ్/ప్రజా స్వేచ్ఛ
ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చరిత్ర సృష్టించింది. అత్యధిక సార్లు ఈ టైటిల్‌ను సాధించిన జట్టుగా నిలిచింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. సవాల్‌తో కూడిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. ఛేదనలో మొనగాడు -మిగతా 3 లో



## నేటి నుంచి పార్లమెంటు రెండో దశ

- ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ప్రతిపక్షాల వ్యూహం
- వక్ఫ్ సవరణ బిల్లు, బడ్జెట్ ఆమోదం అంశాలపై కేంద్రం దృష్టి
- సమావేశాల్లో గందరగోళం ఏర్పడే అవకాశం

న్యూఢిల్లీ/ప్రజా స్వేచ్ఛ
సోమవారం నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండో దశ ప్రారంభం కానుంది. ఈ సమావేశంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య అనేక అంశాలపై వాడీవేడి చర్చలు కొనసాగే అవకాశం ఉంది. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు, మణిపూర్ హింస, ట్రంప్ ప్రభుత్వంతో భారతదేశ సంబంధాలు వంటి అంశాలను లేవనెత్తాలని ప్రతిపక్షం యోచిస్తున్నట్టు సమాచారం. -మిగతా 3 లో



## నాటో నుంచి అమెరికా నిష్క్రమించాలి

ఎలన్ మస్క్


న్యూయార్క్
నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (ఎన్‌ఏటీఓ) కూటమిపై ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుంచి నిష్క్రమించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సీనియర్ సలహాదారు మైక్ లీ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్‌కు మస్క్ మద్దతుపలికారు. వెంటనే అగ్రరాజ్యం నాటో, ఐక్యరాజ్య -మిగతా 3 లో

## 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా

# తుంచేసే కుట్ర

### దీన్ని బీసీ సమాజం తిప్పికొట్టాలి

- కులగణనతో మోడీ మెడపై కత్తి వేలాడుతుందనే బీజేపీ, బీఆర్ఎస్ గగ్గోలు
- అందుకే లెక్కలు తప్పంటున్నారు
- ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- ఆలె నరేంద్రను కాంగ్రెస్ కేంద్రమంత్రిని చేసింది
- కేసీఆర్ ధృతరాష్ట్ర కౌగిలితో ఆయన్ని ఖతం చేశారు
- పద్మశాలీల ఆత్మీయ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్రలు జరుగుతున్నాయనీ, వీటిని బీసీ సమాజం తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. రాహూల్‌గాంధీ పిలుపు మేరకు రాష్ట్రంలో కులగణన నిర్వహించి, అసెంబ్లీలో తీర్మానం చేశామనీ, దీనితో ప్రధాని నరేంద్రమోడీ -మిగతా 3 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు వీరే

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్
ఎమ్మెల్యే కోటాలో ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఏఐసీసీ ప్రకటించింది. ఈమేరకు శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. నాలుగు స్థానాల్లో మూడు కాంగ్రెస్ తీసుకోగా, ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. కాంగ్రెస్ అభ్యర్థులుగా -మిగతా 3 లో





## మహిళాశక్తి వేడుకల్లో పచ్చి అబద్ధాలు

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్
- మాజీమంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్
మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వకుండానే ఇచ్చినట్టు మోసం చేసారని ఆరోపించారు. రూ.4 కోట్లకే వడ్డీ లేని రుణాలు వర్తిస్తాయనీ, మిగతా రూ.16వేల కోట్లకు 12శాతం చొప్పున మహిళా సంఘాలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. స్కూల్ యూనిఫామ్స్ నుంచి మొదలుకుని మొబైల్ ఫిష్ వ్యాన్ల వరకు మహిళా -మిగతా 3 లో



## యంగ్ ఇండియా'కు రూ.11వేల కోట్లు మంజూరు

వెల్లడించిన మంత్రులు భట్టి, కోమటిరెడ్డి, పొంగులేటి

-హైదరాబాద్
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కోసం రూ.11వేల కోట్ల నిధుల్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశ చరిత్రలోనే విద్యాశాఖకు ఇంత భారీ మొత్తంలో ఏకకాలంలో నిధులు కేటాయించడం తొలిసారి అని -మిగతా 3 లో

## 16వ రోజు బయటపడిన

# మృతదేహం

- ఇంజినీర్ గురుప్రీత్ సింగ్‌దిగా గుర్తింపు
- మిగిలినవారి కోసం అన్వేషణ
- విలవిలలాడుతున్న కుటుంబాలు
- టీబీఎం తొలగిస్తే పైకప్పు కూలే అవకాశం
- సాంకేతికంగా ముందుకెళుతున్న రెస్క్యూ టీమ్

మహబూబ్‌నగర్ ప్రజా స్వేచ్ఛ
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రాత్రి పగలు తేడా లేకుండా వేలాదిమంది రెస్క్యూ టీమ్ సభ్యుల సమిష్టి కృషి ఫలితంగా ఒకరి మృతదేహం లభ్యమయింది. కేరళ నుంచి రప్పించిన కడావర్ డాగ్స్, ఎన్‌డీఆర్ఎఫ్ ఆర్మీ నేవీ బృందాల సమిష్టి కృషితో ఆదివారం సాయంత్రానికి ఒక మృతదేహం లభించగా.. -మిగతా 3 లో



# కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై విద్వేషపూరిత రాతలు..

– ఖండించిన భారత్



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

అమెరికాలోని కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి జరిగింది. చినో హిల్స్‌లోని బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై పెయింట్‌తో కొందరు వ్యక్తులు విద్వేషపూరిత రాతలు రాశారు. ఆలయ అధికారులు ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే, ఈ దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'కాలిఫోర్నియా చినో హిల్స్‌లోని హిందూ దేవాలయంపై జరిగిన దాడి వార్తలను చూశాం. ఇలాంటి హేయమైన చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా ప్రార్థనా స్థలాలకు తగిన భద్రతను కల్పించాలని కోరుతున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. గతేడాది సెప్టంబర్‌లోనూ ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి. కాలిఫోర్నియా శాక్రమెంటోలోని బాప్స్ శ్రీ స్వామినారాయణ మందిరంపై విద్వేషపూరిత రాతలు రాశారు. దీనికి ముందు సైతం న్యూయార్క్‌లోని బాప్స్ మందిరం వద్ద దుండగులు ఇదే విధంగా ప్రవర్తించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్ల మృతి



ఆదిలాబాద్‌రూరల్‌ప్రజా స్వేచ్ఛ

ఆగి ఉన్న ఐచర్‌ని ప్రయివేట్ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు డ్రైవర్లు మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున మండలంలోని జందాపూర్ 44వ జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ూ% మండలంలోని జందాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద 44వ జాతీయ రహదారి పైన ఆగి ఉన్న ఐచర్‌ను ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు మృతి చెందగా పదిమందికి గాయాలయ్యాయి. వారిని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మార్చి 8న హైదరాబాద్ నుంచి మధ్యప్రదేశ్ జాబల్‌పూర్ బయలుదేరినట్టు తెలిపారు. డ్రైవర్ ప్రదీప్ సావ్(35), చత్తీస్‌గఢ్‌కు చెందిన లచన్ సావ్(33) మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐ ఫణిధర్, ఎస్ఐ ముజాహిద్, పోలీస్ బృందం ఘటనా స్థలాన్ని సందర్శించారు.

# 13న ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో రైతుల ధర్నా

– అంబానీ, అదానీ కంపెనీలకు వ్యవసాయాన్ని కట్టబెట్టే యత్నం

– మోడీ సర్కారు రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి : ఎస్‌కేఎం




ప్రజా స్వేచ్ఛ –హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ నెల 13న వేలాది మంది రైతులతో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) కన్వీనర్లు పశ్యపద్మ, టి.సాగర్, జక్కుల వెంకటయ్య, నాయకులు మూఢ్ శోభన్ నాయక్, శ్రీనివాస్ ప్రకటించారు. ఈ నెల 12 వరకు జిల్లాల్లో ధర్నాలు చేయాలని కోరారు. ఈ ధర్నాలను జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆఫీసులో 13న జరిగే ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

# కౌన్ బనేగా కెనడా ప్రధాని

--రేసులో నలుగురు.. నేడే ఓటింగ్..




ఓట్టావా:ప్రజా స్వేచ్ఛ

అమెరికా నుంచి కెనడా టారిఫ్‌ల సవాల్ ఎదుర్కొంటున్న వేళ.. కెనడా పాలనా పగ్గాలు ఎవరు చేపట్టబోతున్నారనే విషయం ఆసక్తిగా మారింది. రేసులో మొత్తం నలుగురు ఉండగా.. వారిలో ట్రూడో వారసులు అయ్యేదెవరనే అంశం ఉత్కంఠ రేపుతోంది. నూతన ప్రధాని ఎంపిక కోసం లిబరల్ పార్టీ లో ఓటింగ్ జరగనుంది. మొత్తం 1.40 లక్షల మంది ఈ ఓటింగ్‌లో పాల్గొననున్నారు. కెనడా ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవి నుంచి వైదొలగనున్నట్టు గత జనవరిలో ప్రకటించారు. ఈ క్రమంలో పార్టీ నూతన సారథిని ఎన్నుకునేందుకు అధికార లిబరల్ పార్టీ సిద్ధమైంది. అందుకోసం ఆదివారం ఓటింగ్ నిర్వహించనుంది. ఈ రేసులో మొత్తం నలుగురు కొనసాగుతున్నారు. వారిలో మార్క్ కార్నీ, క్రిస్టియా ఫ్రీలాండ్, కరినా గౌల్డ్, ఫ్రాంక్ బేలిస్‌లు ఉన్నారు. ఆ నలుగురిలో మార్క్ కార్నీ, ఫ్రీలాండ్‌ల మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ.. మాజీ బ్యాంకర్ అయిన కార్నీ నూతన ప్రధానిగా ఎన్నికయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ కెనడాకు గతంలో గవర్నర్‌గా పనిచేసిన మార్క్ కార్నీ.. అంతకుముందు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. ఇక ట్రూడో ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన క్రిస్టియా ఫ్రీలాండ్.. గత డిసెంబర్‌లో తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా సందర్భంగా ఫ్రీలాండ్ రాసిన లేఖ ట్రూడో రాజీనామాకు దారితీసిందనే వాదన వినిపిస్తోంది.

# పెరుగుతున్న ఎండలు

– ప్రభుత్వాస్పత్రుల్లో ముందస్తు ఏర్పాట్లు

– చిన్నపిల్లలు, వృద్ధులకు జాగ్రత్తలు అవసరం : నిపుణులు



హైదరాబాద్‌ప్రజా స్వేచ్ఛ

ఎండల తీవ్రత పెరుగుతోంది. రోజురోజుకు వాతావరణం వేడెక్కుతోంది. గత రెండు, మూడు రోజుల్లోనే ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెంటిగ్రేడ్స్ పెరిగినట్టు వాతావరణశాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రజలు డీహైడ్రేట్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులతో పాటు వైద్యారోగ్యశాఖాధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం, గ్లోబల్ వార్మింగ్ పెరగడం వంటి వాతావరణ మార్పులతో పాటు, మనిషి కలుషిత ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, రోగ నిరోధక శక్తి తగ్గడం తదితర కారణాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అందువల్ల ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని నిపుణులు సూచిస్తున్నారు. దాహంగా లేకపోయినా సరే వీలైనన్ని ఎక్కువసార్లు నీళ్లు తాగడం ద్వారా శరీరం డీహైడ్రేటేషన్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. నీటితో పాటు ఇంట్లో తయారు చేసుకున్న లెమన్ వాటర్, బటర్ మిల్క్, సాల్ట్ -షుగర్ సొల్యూషన్, ఫ్రూట్ జ్యూస్ వంటివి తీసుకుంటే మంచిది. ప్రయాణ సమయాల్లో నీటిని వెంట తీసుకెళ్లాలి. ఆహార పదార్థాలు, వాటర్ మెలన్, మస్క్ మెలన్, ఆరెంజ్, ద్రాక్ష పళ్లు, పైనాపిల్ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు ఎంపిక చేసుకోవాలి. వీటితో పాటు కూరగాయలను తీసుకోవాలి. వదులుగా ఉన్న లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరిస్తే బయటి వాతావరణంలో ఉష్ణోగ్రత ప్రభావం శరీరంపై తక్కువగా ఉంటుంది. గొడుగు, క్యాప్, టవల్,, సాంప్రదాయ తలపాగలతో తలను కవర్ చేసుకోవాలి. తప్పనిసరిగా చెప్పులు ధరించాలి. సాధ్యమైనంత వరకు బయటి గాలి వచ్చే చల్లని ప్రదేశాల్లో ఉండాలి. సూర్యుని నుంచి వేడి నేరుగా ఇంట్లోకి రాకుండా కిటికీలు, కర్టెన్లను మూసి ఉంచుకుని, రాత్రి సమయంలో, వాతావరణంలో ఉష్ణోగ్రత తగ్గాక తెరిచి ఉంచాలి.

## పని వేళలను మార్చుకోవాలి

సాధ్యమైనంత వరకు బయటి పనులను ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళలకు మార్చుకోవాలి. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయట పనుల పెట్టుకోవద్దు. ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్స్, ఎక్కువ మొత్తంలో షుగర్ కలిగిన పానీయాలు తీసుకుంటే అవి శరీరంలో ఉన్న నీటి శాతాన్ని తగ్గించి కడుపునొప్పికి కారణమవుతాయి.

# జెలెన్‌స్కీని బెదిరించిన మస్క్..



వాషింగ్టన్ డిసి ప్రజా స్వేచ్ఛ

అమెరికా అధ్యక్షులు ట్రంప్ సలహాదారు ఎలన్ మస్క్ మరోసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని బెదిరించారు. సైనిక సమాచార మార్పిడిలో కీలకమైన తన స్టార్‌లింక్ నెట్‌వర్క్‌ని నిలిపివేస్తే.. ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ ఏళ్ల తరబడి కొనసాగిస్తున్న మారణహోమం తనని బాధపెడుతోందని ఆదివారం సోషల్‌మీడియా 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభనలో ఉక్రెయిన్ తప్పనిసరిగా ఓటమి పాలవుతుందని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా పోరాటం చేయాలని తాను పుతిన్‌కు సవాలు విసిరానని అన్నారు. ఉక్రెయిన్‌కి వెన్నెముక అయిన తన స్టార్ లింక్ నెట్‌వర్క్‌ని నిలిపివేస్తే ఆ దేశ రక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతుందని అన్నారు. సంవత్సరాల పాటు కొనసాగుతున్న మారణహోమం తనకు బాధకలిగించిందని అన్నారు. ఎవరైతే వాస్తవంగా శ్రద్ధ వహిస్తారో, ఆలోచిస్తారో, అర్థం చేసుకుంటారో వారు ఈ కసాయి దాడులు నిలిచిపోవాలని కోరుకుంటారని అన్నారు. ఇప్పుడు శాంతి కావాలని అన్నారు. వైట్ హౌస్ ఎదుట ప్రదర్శనకారులు భారీ ఉక్రెయిన్ జెండాను ఎగురవేయడంపై స్పందిస్తూ.. టాప్10ఉక్రెయిన్ ఒలిగార్క్ (బిలియనీర్స్)లపై ముఖ్యంగా మొనాకోలో ఉన్నవారిపై ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చారు. డెమోక్రాట్ల చర్యలకు నిధులు అందిస్తుందని వారేనని అన్నారు.

# వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారు?

విలేకర్ల సమావేశంలో మంద కృష్ణ మాదిగ




ప్రజా స్వేచ్ఛ–హైదరాబాద్

వర్గీకరణ పూర్తికాకుండానే ఆగమేఘాల మీద ఉద్యోగాల భర్తీ ఎందుకు చేస్తున్నారని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. గ్రూప్ 1,2 తో పాటు అనేక పోస్టులకు వారంలోనే ఫలితాలెందుకు ప్రకటించనున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఉద్యోగ నియామకాల విషయంలో ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఫలితాల ప్రకటన ఆపకపోతే ఎస్సీ నిరుద్యోగుల ఆగ్రహానికి వారి రాజకీయ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మాలల భ్రమలో ఉన్నారనీ, మాలల ఒత్తిడికి తలొగ్గి పని చేస్తున్నారని ఆరోపించారు. నేటి నుంచి వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు జిల్లాల్లో నిరవధిక దీక్షలు చేస్తామని ప్రకటించారు. వర్గీకరణకు మద్దతిచ్చే సంఘాలు.. రాజకీయ పార్టీలను కలుపుకుపోతామని తెలిపారు. అన్ని యూనివర్సిటీల్లో దీక్షలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగతో పాటు ఆ సంఘం రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా తుంచేసే కుట్ర

(మొదటి తరువాయి)

మెడపై కత్తి వేలాడుతున్నదని గమనించి, బీజేపీ, బీఆర్ఎస్ గగ్గోలు పెడుతున్నాయని చెప్పారు. అందుకు ఆ రెండు పార్టీలు కులగణన లెక్కలు తప్పు అని ప్రచారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు లెక్కల్లో రాష్ట్రంలో ఉన్నత కులాలు 21 శాతం ఉన్నాయని పేర్కొన్నారనీ, తమ సర్వేలో అగ్రవర్ణాలు కేవలం 15.28 శాతం మంది మాత్రమే ఉన్నారని నిర్ధారణ అయ్యిందని వివరించారు. అఖిల భారత పద్మశాలి మహాసభ ఆధ్వర్యంలో ఆదివారంనాడిక్కడి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కులగణన చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సభను నిర్వహించారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఆత్మగౌరవం, త్యాగంలో పద్మశాలీలు ముందుంటారనీ, దానికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీనే నిదర్శనమని చెప్పారు. తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అనీ, అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం కనీసం నివాళులు కూడా అర్పించకుండా అవమానించిందని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర అనీ, ఆయన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేస్తే, కేసీఆర్ ధృతరాష్ట్ర కౌగిలితో ఆయన్ని ఖతం చేశారని



గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసుకొని, దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామనీ, ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా ఆయన పేరే పెడతామని ప్రకటించారు. ఆ బాధ్యతను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు అప్పగిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రూ.600 కోట్ల విలువైన ఒక కోటి 30 లక్షల చీరల ఆర్డర్‌ను నేతన్నలకు ఇచ్చి చేనేత రంగాన్ని ఆదుకుంటున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఇక్కడి పద్మశాలీలు కీలకపాత్ర పోషిస్తున్నారనీ, షోలాపూర్‌లో నిర్మించే మార్కండేయ భవనానికి రూ.కోటి నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. పద్మశాలీయులకు ఆర్ధికంగా, రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత మగ్గంపై సీఎం రేవంత్‌రెడ్డి వస్త్రాన్ని నేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# 16వ రోజు బయటపడిన మృతదేహం

(మొదటి తరువాయి)

ఇంజనీర్ గురుప్రీత్ సింగ్‌గా కార్మికులు గుర్తించారు. ఈ మృతదేహం పక్కనే మరికొంతమంది కార్మికుల మృతదేహాలు ఉండొచ్చనే అభిప్రాయంతో తవ్వకాలను ముమ్మరం చేశారు. 16 రోజుల క్రితం ప్రమాదానికి గురై ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8మంది కార్మికుల ఆచూకీ కోసం 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలు అధికారుల పర్యవేక్షణలో షిఫ్టులుగా టన్నెల్‌లోకి వెళ్లి సహాయక చర్యలు చేపడుతున్నారు. కాగా, సొరంగంలో కార్మికులు శవాలుగా బయటకు వస్తుండటంతో కార్మికుల కుటుంబాలు గొల్లుమంటున్నాయి. సొరంగంలో చిక్కుకున్న కార్మికులంతా ఎల్లప్పుడూ కలిసి ఉండే వారిని, చనిపోయే ముందు సైతం కలిసి చనిపోయారని కార్మికులు కన్నీరు మున్నీరవుతు న్నారు. ఒక మృతదేహాన్ని వెలికితీయడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ -1లో జరిగిన ప్రమాదకర సంఘటన సహాయక చర్యలను రాష్ట్రప్రభుత్వం ముమ్మరం చేసింది. రాష్ట్ర విపత్తు నిర్వాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ నేతృత్వంలో రక్షణ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఆదివారంతో ఎస్ఎల్‌బీసీ సంఘటన జరిగి 15 రోజులు దాటి 16వ రోజుకు చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీలు వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ సంస్థ జయప్రకాష్ ప్రతినిధి ప్రవీణ్ సింగ్.. టన్నెల్ వద్ద పరిస్థితులపై మరోసారి సమీక్షించారు. ఆదివారం కేరళ నుంచి వచ్చిన బెల్జియం నెలోనాయిస్ జాతికి చెందిన రెండ కుక్కలు మాయ, మర్ఫిని పంపించారు. వాటితో పాటు ఉదయం 157 మంది కార్మికులు, సాంకేతిక నిపుణులు రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లారు. ఇంజనీర్ గురుప్రీత్ సింగ్.. రాబిన్ ఇండియా ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. టీబీఎంపై మట్టిపడి శకలాల కింద ఇంజనీర్ ఇరుక్కొని చనిపోయారు. ఆయన మృతదేహాన్ని చేతికున్న కడియంతో గుర్తించారు. ఆదివారం తొలి మృతదేహం బయటపడటంతో మిగతా వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గ్యాస్ కట్టర్‌తో ఇనుప రాడ్లను తొలగించి ఒక్కొక్కరిని బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

**రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి**

రెండు రోజుల్లో ఎస్ఎల్బీసీ సొరంగం ఆపరేషన్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ఇక చనిపోయిన కార్మికులను తమ సొంత ప్రాంతాలకు తీసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మృతదేహాన్ని వెలికి తీయగానే అంబులెన్స్‌లో జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలిస్తారు. అక్కడ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబాలకు తగిన పరిహారం ప్రకటించే అవకాశాలున్నాయి.

# చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా

(మొదటి తరువాయి)

విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా.. రోహిత్ శర్మ (76) అర్ధ సెంచరీతో చెలరేగాడు. మిడిల్‌లో శ్రేయస్ అయ్యర్ (48, 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టగా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్, 33 బంతుల్లో 1 ఫోర్లు, 1 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (29, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించటంతో మరో 6 బంతులు ఉండగానే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45) మాయ చేయగా న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251/7 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63, 101 బంతుల్లో 3 ఫోర్లు), మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్, 40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో మెరిశారు. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిన కివీస్‌కు అంతిమ పోరులోనూ భంగపాటు తప్పలేదు. 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్‌పై రోహిత్‌సేన దుబారులో ప్రతీకారం తీర్చుకుంది!.

**రోహిత్ దంచికొట్టగా..**

ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (76) దంచికొట్టాడు. పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టిన రోహిత్ శర్మ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 41 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ (31, 50 బంతుల్లో 1 సిక్స్) రోహిత్‌కు చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి వికెట్‌కు భారత్‌కు 105 పరుగులు జోడించింది. ఇక కివీస్‌కు కష్టమే అనుకున్న తరుణంలో వరుస వికెట్లు భారత్‌ను ఒత్తిడిలో పడేశాయి. విరాట్ కోహ్లి (1), శుభ్‌మన్, రోహిత్ శర్మలు 17 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు.

**ఆదుకున్న శ్రేయస్**

కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (48) మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన అయ్యర్.. భారత్‌ను గట్టెక్కించాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన అయ్యర్ 62 బంతుల్లో 48 పరుగులు చేశాడు. అర్ధ సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రవీంద్ర జడేజా (9 నాటౌట్, 6 బంతుల్లో 1 ఫోర్) లాంఛనం ముగించారు. కివీస్ స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్, రచిన్‌లు మెరిసినా.. కీలక పేసర్ మాట్ హెన్రీ లేకపోవటంతో భారత్‌పై ఒత్తిడి పెంచలేకపోయారు. 49 ఓవర్లలోనే 254 పరుగులు చేసిన భారత్ మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.

**మెరిసిన డార్లీ, బ్రేస్‌వెల్**

టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను పవర్‌ప్లే, డెత్ ఓవర్ల పరుగులే రేసులో నిలిపాయి. ఓపెనర్ రచిన్ రవీంద్ర (37) ఆరంభంలో దూకుడుగా ఆడాడు. దీంతో తొలి పది ఓవర్లలో ఆ జట్టు 69 పరుగులు చేసింది. మిడిల్ ఓవర్లలో గ్లెన్ ఫిలిప్స్ (34) మెరువగా.. డార్లీ మిచెల్ (63) అర్ధ సెంచరీతో ఆదుకున్నాడు. ఒక్కో పరుగు జోడించిన మిచెల్ కెరీర్‌లో నెమ్మదైన అర్ధ సెంచరీ బాదాడు. స్పిన్‌ను ఎదుర్కొని 91 బంతుల్లో ఓ ఫోర్‌తో 50 పరుగుల మార్క్ చేరుకున్నాడు. 40 ఓవర్లలో 172/5తో కష్టాల్లో ఉన్న కివీస్‌ను ఆల్‌రౌండర్ మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్) నిలబెట్టాడు. 3 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన బ్రేస్‌వెల్ డెత్ ఓవర్లలో కివీస్‌కు 79 పరుగులు అందించాడు. దీంతో ఆ జట్టు 50 ఓవర్లలో 251/7 పరుగుల మంచి స్కోరు చేయగల్గింది.

**స్కోరు వివరాలు :**

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : విల్ యంగ్ (ఎల్బీ) వరుణ్ 15, రచిన్ రవీంద్ర (బి) కుల్దీప్ 37, కేన్ విలియమ్సన్ (సి,బి) కుల్దీప్ 11, డార్లీ మిచెల్ (సి) రోహిత్ (బి) షమి 63, టామ్ లేథమ్ (ఎల్బీ) జడేజా 14, గ్లెన్ ఫిలిప్స్ (బి) వరుణ్ 34, మైకల్ బ్రేస్‌వెల్ నాటౌట్ 53, మిచెల్ శాంట్నర్ (రనౌట్) 8, నాథన్ స్మిత్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు :18, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 251.

వికెట్ల పతనం : 1-57, 2-69, 3-75, 4-108, 5-165, 6-211, 7-239.

బౌలింగ్ : మహ్మద్ షమి 9-0-74-1, హార్దిక్ పాండ్య 3-0-30-0, వరుణ్ చక్రవర్తి 10-0-45-2, కుల్దీప్ యాదవ్ 10-0-40-2, అక్షర్ పటేల్ 8-0-29-0, రవీంద్ర జడేజా 10-0-30-1.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (స్టంప్డ్) లేథమ్ (బి) రచిన్ 76, శుభ్‌మన్ గిల్ (సి) ఫిలిప్స్ (బి) శాంట్నర్ 31, విరాట్ కోహ్లి (ఎల్బీ) బ్రేస్‌వెల్ 1, శ్రేయస్ అయ్యర్ (సి) రచిన్ (బి) శాంట్నర్ 48, అక్షర్ పటేల్ (సి) ఓరౌర్క్ (బి) బ్రేస్‌వెల్ 29, కెఎల్ రాహుల్ 34 నాటౌట్, హార్దిక్ పాండ్య (సి,బి) జెమీసన్ 19, రవీంద్ర జడేజా నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (49 ఓవర్లలో 6 వికెట్లకు) 254.

వికెట్ల పతనం : 1-105, 2-106, 3-122, 4-183, 5-203, 6-241.

బౌలింగ్ : కైల్ జెమీసన్ 5-0-24-1, విలియం ఓరౌర్క్ 7-0-56-0, నాథన్ స్మిత్ 2-0-22-0, మిచెల్ శాంట్నర్ 10-46-2, రచిన్ రవీంద్ర 10-1-47-1, మైకల్ బ్రేస్‌వెల్ 10-1-28-2, గ్లెన్ ఫిలిప్స్ 5-0-31-0.

## నాటో నుంచి అమెరికా నిష్క్రమించాలి

(మొదటి తరువాయి)

సమితి నుంచి నిష్క్రమించాలని కోరారు. ఐరోపా దేశాల రక్షణ కోసం యూఎస్ డబ్బులు చెల్లించడం ఏమాత్రం సమంజసమైన విషయం కాదని పేర్కొన్నారు. ఇప్పటికే నాటో భవిష్యత్తుపై ఆ దేశాల్లో సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో మస్క్ వ్యాఖ్యలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గతంలో నాటో దేశాల్లో నిధుల కేటాయింపుపై ట్రంప్ మాట్లాడుతూ..కూటమిలో నిర్ణయించిన విధంగా అన్ని దేశాలు రక్షణ వ్యవస్థ బలోపేతానికి తమ జీడీపీ నుంచి తగిన మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. నాటోలోని ఇతర దేశాలు తమ వంతు నిధులను కేటాయించకపోతే తమ రక్షణ దళాలను వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు.కాగా రక్షణ వ్యయాన్ని భారీగా పెంచే ఉద్దేశంతో ఈయూ దేశాలు గత వారం బ్రస్సెల్స్‌లో అత్యవసర శిఖరాగ్ర సమావేశం నిర్వహించాయి. తమ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు 800 బిలియన్ యూరోల (841 బిలియన్ డాలర్ల)తో ప్రణాళిక ప్రతిపాదించాయి. రక్షణ కోసం సభ్య దేశాలకు 162.5 బిలియన్ డాలర్ల రుణాలను అందించే యూరోపియన్ కమిషన్ ప్రతిపాదనపై చర్చించాయి. తాజాగా ఉక్రెయిన్ పట్ల అమెరికా తీరు ఐరోపా దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తోంది. అసలు యూఎస్ వ్యూహం ఏమిటో ఇప్పటికీ స్పష్టంగా తెలియట్లేదని ఈయూ రక్షణ కమిషనర్ ఆండ్రియస్ కుబిలియస్ అన్నారు

## నేటి నుంచి పార్లమెంటు రెండో దశ

(మొదటి తరువాయి)

గ్రాంట్ డిమాండ్లకు పార్లమెంటు ఆమోదం పొందడం, బడ్జెట్ ప్రక్రియను పూర్తి చేయడం, మణిపూర్ బడ్జెట్‌కు ఆమోదం పొందడం వక్ఫ్‌సవరణ బిల్లు ఆమోదించడంపై ప్రభుత్వం దృష్టి సారించనుంది.దీనితో పాటు.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ప్రకటించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక చట్టబద్ధమైన ప్రతిపాదనను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అదే సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం మణిపూర్ బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టనున్నారు. ఎందుకంటే ముఖ్యమంత్రి ఎన్ బిరెన్ సింగ్ రాజీనామా తర్వాత.. ఫిబ్రవరి 13 నుంచి ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉంది.

**ప్రతిపక్షాల ఆరోపణ ఏమిటి?**

డూప్లికేట్ ఓటరు ఫొటో గుర్తింపు కార్డు (ఈపీఐసీ) నంబర్ల విషయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం సన్నాహాలు చేస్తున్నాయి. ఇటీవల, ఈ అంశాన్ని లేవనెత్తడంలో తృణమూల్ కాంగ్రెస్ కీలకపాత్ర పోషించింది. ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం రాబోయే మూడు నెలల్లో దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. అయితే పశ్చిమ బెంగాల్‌లో ఇతర రాష్ట్రాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ల జాబితాలను తారుమారు చేశారనే టీఎంసీ వాదనను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. కొంతమంది ఓటర్లకు ఒకే ఓటరు ఐడీ నంబర్ ఉండవచ్చు, కానీ జనాభా సమాచారం, అసెంబ్లీ నియోజకవర్గం , పోలింగ్ స్టేషన్ వంటి ఇతర వివరాలు భిన్నంగా ఉంటాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. టీఎంసీ నాయకులు సోమవారం ఎన్నికల సంఘాన్ని కలవనున్నారు. బడ్జెట్ సమావేశాల రెండవ దశలో పార్లమెంటు ఉభయ సభల్లో ఈ అంశాన్ని లేవనెత్తడానికి కాంగ్రెస్, డీఎంకే, శివసేన-యూబీటీ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలను కూడా ఏకం చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు వీరే

(మొదటి తరువాయి)

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, నల్లగొండ డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మెన్, సీనియర్ నేత విజయశాంతి పేర్లను ప్రకటించారు. ఎమ్మెల్యే కోటాలో ఐదుగురు ఎమ్మెల్సీలకు అవకాశం ఉన్నది. ఈనెల 10లోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఆధారంగా నాలుగు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు వస్తాయి. కాంగ్రెస్‌కు ఎంఐఎంతోపాటు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఓట్లు వేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

## మహిళాశక్తి వేడుకల్లో పచ్చి అబద్ధాలు

(మొదటి తరువాయి)

సంఘాలకు ఇచ్చిన ఘనత తమదేనని అబద్ధాలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. సీఎం వరంగల్ సభలో మహిళా సంఘాలకిచ్చిన చెక్ క్లియర్ కాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.ం

## యంగ్ ఇండియా'కు రూ.11వేల కోట్లు మంజూరు

(మొదటి తరువాయి)

చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్‌లో ప్రపంచాన్ని శాసించే సంస్థల్లో పనిచేసే విధంగా ఎదుగుతారనీ, ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. తొలి విడతలో అంతర్జాతీయ ప్రమాణాలతో 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. పేద, బడుగు, బలహీన, సామాన్య, మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గతంలో ఈ పాఠశాలల నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ.600 కోట్లు నిధుల్ని కేటాయించిందని గుర్తుచేశారు. ఒక్కో పాఠశాల దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో, అద్భుతమైన క్రీడా ప్రాంగాణాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అక్కడే నివాస వసతి ఏర్పాట్లతో గృహ సముదాయాలు ఉంటాయని వివరించారు. ఆధునికి సాంకేతికతతో, అంతర్జాతీయ ప్రమాణాలతో, డిజిటల్ విద్యా బోధన చేసేలా ఈ పాఠశాలలు డిజైన్ చేయబడ్డాయని తెలిపారు. విద్యార్థులకు కావలసిన ల్యాబ్స్, లైబ్రరీ, మినీ యాప్ థియేటర్ కూడా ఉంటుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా వీటి నిర్మాణం, విద్యాబోధన ఉంటాయనీ, సామాజిక మార్పును తెస్తాయని విశ్వసం వ్యక్తం చేశారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం, రఘురాంరెడ్డి, బలరాంనాయక్, ఖమ్మం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణలో ఎన్డీయే కూటమి?

అధ్యాపకులు, పట్టభద్రుల నియోజక వర్గాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో ఓటర్లు అధికార, ప్రతిపక్షాలకు తమదైన రీతిలో సంకేతాలు ఇచ్చారు. తెలంగాణలో ఓటర్ల తీర్పు ప్రతిపక్షానికి బలం చేకూర్చగా... ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ప్రతిపక్షం తన పద్ధతులు మార్చుకోని పక్షంలో మనుగడే కష్టమన్న హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలో అధ్యాపకులు, పట్టభద్రుల నియోజకవర్గాలు రెండింటినీ భారతీయ జనతా పార్టీ గెలుచుకోవడం ద్వారా మూడు ప్రధాన రాజకీయ పార్టీలలో తనదే పైచేయి అని రుజువు చేసుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గంలోనే అధికారికంగా పోటీచేసింది. గత ఎన్నికల్లో గెలుచుకున్న ఈ స్థానాన్ని ఇప్పుడు కోల్పోవడం ఆ పార్టీకి దెబ్బ అనే చెప్పుకోవచ్చు. ఒకప్పుడు ఉత్తర తెలంగాణ భారత రాష్ట్ర సమితికి ఆయువుపట్టుగా ఉండేది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పరాభవాన్ని మూటగట్టుకోగా బీజేపీ బలపడింది. ఇప్పుడు ఈ ఎన్నికల్లో ఆ పార్టీ తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. తెలంగాణ ఉద్యమానికి అండగా ఉండిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధ్యాపకుల నియోజకవర్గంలో కూడా బీజేపీ పాగా వేసింది.
భారత రాష్ట్ర సమితి ఎన్నికలకు దూరంగా ఉండటం బీజేపీకి కలిసొచ్చింది. ముక్కోణపు పోటీ జరిగి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో చెప్పలేంగానీ, బీజేపీ తెలంగాణలో విస్తరిస్తోందన్న అభిప్రాయం ఈ ఎన్నికల ఫలితాలతో ధ్రువపడింది. అదే సమయంలో కాంగ్రెస్ బలహీనపడుతోందన్న అభిప్రాయానికి బలం చేకూరుతోంది. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ పరిస్థితి ఏమిటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు తనకు బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం నాడు చెప్పుకొన్నారు. అదే నిజమైతే పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ మద్దతు పొందిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఓడిపోకూడదు. ఆయన మూడో స్థానానికే పరిమితమయ్యారు. దీంతో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత రాష్ట్ర సమితి స్థానాన్ని భారతీయ జనతా పార్టీ ఆక్రమించబోతున్నదా? అన్న సందేహం సహజంగానే ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే తెలంగాణలో బీజేపీ మొదటి నుంచి కొంత బలంగానే ఉంది. ఇటీవలి కాలంలో ఆ పార్టీ శాసనసభలో కూడా బలం పెంచుకుంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు ఎలా ఉండబోతున్నాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**తెలంగాణలో నేతల సన్నాహాలు!**

జాతీయ స్థాయిలో ఎన్డీయేను పటిష్ఠం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ భావిస్తున్నందున వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో కూడా ఎన్డీయే ప్రయోగం అమలు చేస్తారా? అన్న ప్రశ్న కొన్ని రోజులుగా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి ఘన విజయం సాధించాయి. తెలుగుదేశం పార్టీకి సొంతంగా మెజారిటీ సమకూరినప్పటికీ ఎన్డీయే కూటమిగానే ముందుకెళుతున్నాయి. ఇదే ప్రయోగాన్ని తెలంగాణలో కూడా అమలు చేస్తే... అన్న చర్చ ఇప్పుడు ఆ మూడు పార్టీలలో నడుస్తోంది. తెలంగాణలో బీజేపీ సంస్థాగతంగా బలంగా ఉండగా, తెలుగుదేశం పార్టీ ఓట్ల పరంగా అంతో ఇంతో బలంగా ఉంది. జనసేనకు కూడా తెలంగాణలో కొన్ని ఓట్లు ఉన్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో అది కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చింది. తెలుగుదేశం పార్టీ సొంతంగా పోటీ చేస్తే ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవచ్చునుగానీ, ప్రధాన పార్టీతో జతకట్టి పోటీ చేస్తే ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగలదు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాత్రం ఎన్డీయే కూటమి ఎందుకు ఏర్పడకూడదు? అన్న ప్రశ్న ఇటీవలి కాలంలో వినపడుతోంది. గతంలో కలిసి పోటీ చేద్దామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రతిపాదించగా బీజేపీ రాష్ట్ర నాయకుల సూచన మేరకు ఆ పార్టీ అగ్రనేతలు తిరస్కరించారు. దీంతో బీజేపీ ఒంటరిగానే పోటీ చేసింది. గత ఎన్నికల్లో జనసేనతో కలిసి పోటీ చేసినా పెద్దగా ఉపయోగపడలేదు. దీంతో తెలుగుదేశం పార్టీకి ఉన్న ఓటర్ల ప్రాధాన్యతను బీజేపీ నాయకులు కూడా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో కూడా పోటీ చేస్తామన్న అభిప్రాయాన్ని చంద్రబాబు ఈ మధ్య వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో ఎన్డీయే కూటమి రూపుదిద్దుకోబోతున్నదని పసిగట్టడం వల్లనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మాట్లాడుతూ, "తెలంగాణలో చంద్రబాబు రాజకీయం చేయాలనుకుంటే సహించేది లేదు" అని వ్యాఖ్యానించారు. ఆయన చంద్రబాబును కేవలం సెంటిమెంటు కోసమే వ్యతిరేకించడం లేదు. ఎన్డీయే కూటమి ఏర్పడితే తెలుగుదేశం, బీజేపీలలో చేరడానికి బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందులో ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఎన్డీయే కూటమి ఏర్పడుతుందని, ఆ కారణంగానే తాను తెలుగుదేశం పార్టీలో చేరే ఆలోచన చేస్తున్నానని కొంతకాలం క్రితం బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యే ఒకరు నాతో చెప్పారు. అప్పట్లో ఆయన చెప్పిన మాటలు టూ ఎర్లీగా అనిపించాయిగానీ, ఇప్పుడు పరిస్థితులు వేగంగానే మారుతున్నాయి. బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచనలు కూడా మారాయంటున్నారు. తెలంగాణలో ఎన్డీయే కూటమి ఏర్పడితే ప్రధానంగా నష్టపోయేది కేసీఆర్ మాత్రమే. అందుకే ఆయన చంద్రబాబుకు తెలంగాణలో ఏం పని అని మళ్లీ ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పుకోవాలి! బీజేపీతో కలసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నుంచి సంకేతాలు వెళ్లినా... బీజేపీ అగ్ర నాయకత్వం పట్టించుకోలేదు. తెలంగాణలో కేసీఆర్ శకం ముగిసిపోవాలని ఆ పార్టీ కోరుకుంటోంది. తెలుగుదేశం, జనసేనను కలుపుకొన్నా తామే పెద్దన్న పాత్రను పోషించవచ్చునని బీజేపీ నాయకులు కూడా భావిస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న కేసీఆర్ 'ఇక లాభం లేదు %–% జనంలోకి వెళ్లాలి' అని నిర్ణయించుకున్నారు. ఇక మీదట శాసనసభకు కూడా హాజరవుతానని ఆయన తాజాగా ప్రకటించారు. తెలంగాణలో ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల వ్యవధి ఉంది. ఈ మూడున్నరేళ్లలో ఏదైనా జరగవచ్చు.

**రేవంత్‌కూ హెచ్చరిక...**

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో బీజేపీ ప్రస్తుతానికి మంచి ఊపు మీద ఉంది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఎన్డీయేకు పురుడు పోయాలన్న ఆలోచన ఊపందుకుంటున్నందున కేసీఆర్ మాత్రమే కాదు – ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మేల్కొనాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వపరమైన, విధానపరమైన విషయాలను కూడా ముఖ్యమంత్రికంటే ముందుగా మంత్రులు, ఇతరులు ప్రకటిస్తున్నారు. దీంతో ప్రభుత్వ రథసారథి ఎవరన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది.

# ప్రాంతాల ఆధిపత్యాలు.. ఆగ్రహాలు!

ఉత్తరాది ఆధిపత్యం... హిందీ సామ్రాజ్యవాదం... ఒకప్పుడు దక్షిణాదిన ప్రముఖంగా వినపడేవి. ఇప్పుడు మళ్లీ ఆ మాటలకూ ఆ భావాలకూ ప్రాచుర్యం వస్తోంది! వచ్చే ఏడాది చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలతో పాటు నూతన విద్యావిధానం అమలుకు కేంద్రం చేపడుతున్న చర్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేస్తున్న విమర్శలు వివాదాస్పద గతాన్ని గుర్తుకు తెస్తున్నాయి. అందులో మంచీచెడూ ఉండొచ్చు. చూసేచూపును బట్టే అది ఉంటుంది. ఉత్తరాది ఆధిపత్య భావన వెనుక ఎంతో చరిత్ర ఉంది. రాజ్యాంగ రూపకల్పనప్పుడు జరిగిన చర్చల్లోనే హిందీ అమలుపై తీవ్ర విభేదాలు తలెత్తాయి. దక్షిణాది నేతల అభిప్రాయాలకు తగిన విలువ ఇవ్వకుండా హిందీని జాతీయభాషగా అమలుచేయటానికి ఉత్తరాది నేతలు గట్టిగానే ప్రయత్నించారు. హిందీని వ్యతిరేకించేవారు జాతీయవాదులే కారనీ ఘాటుగానూ విమర్శించారు. జాతీయ భాషనే ఎంపిక చేసుకోలేకపోతే స్వాతంత్ర్యానికి అర్థం ఏముంటుందన్న ప్రశ్నా తలెత్తింది. దక్షిణాది నాయకులను సమాధానపరచటానికి రాజీసూత్రాన్ని కనుక్కొని 15 ఏళ్లపాటు హిందీ అమలును వాయిదా వేశారు. అప్పటివరకూ కేంద్ర ప్రభుత్వ అధికారభాషగా ఇంగ్లిషు కొనసాగుతుందనీ 1965 జనవరి 26 నుంచి హిందీ జాతీయ భాషగా అమలయ్యేలా రాజ్యాంగ నిబంధనను రూపొందించారు. హిందీ అమలును రాజ్యాంగంలో పొందుపరచటం దక్షిణాది నేతలకు ఇష్టం లేకపోయినా ఉత్తరాది నేతల సంఖ్యాబలం వల్ల ఆమోదించక తప్పలేదు. అందుకే ఆ నిబంధనపై విమర్శలు ఆగలేదు. తమిళనాడులో హిందీకి వ్యతిరేకంగా అప్పటికే తీవ్ర ఉద్యమాలు జరిగాయి. 1937 లోనే రాజాజీ నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో హిందీ అమలు కోసం ఉత్తర్వులు జారీచేయటం పెను వివాదానికి దారితీసింది.


పెరియార్ రామస్వామి నాయకర్ సారథ్యంలో ఆత్మగౌరవ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజులవి. బ్రాహ్మణ వ్యతిరేక భావజాలంతో జస్టిస్‌పార్టీ 1920ల్లోనే అధికారంలోకి వచ్చింది. ఆర్యులు వలసవాదులనీ బ్రాహ్మణులు ఆర్య సంస్కృతికి ఆద్యులనీ ఆ సంస్కృతిలోనే ఇతర కులాల అణచివేత ఉందనీ ద్రావిడులే భారత ప్రాచీన నాగరికతకు అసలు నిర్మాతలనీ ఉత్తరాది నుంచి వారిని తరిమివేశారనీ.. అంటూ పెరియార్ చేసిన వాదనలు చదువరులను బాగా ప్రభావితం చేశాయి. సంస్కృత సాహిత్యాన్నీ




పురాణాలనూ ఆయన తీవ్రంగా విమర్శించారు. మతగ్రంథాలను తగలపెట్టించారు. హిందీ సామ్రాజ్యవాదం అనే భావన అప్పుడే ప్రాచుర్యం పొందింది. తమిళం నుంచి సంస్కృత పదాలను తొలగించే ప్రయత్నమూ ప్రారంభమైంది. మరుగునపడిన తమిళ పదాలను మళ్లీ వాడుకలోకి తీసుకువచ్చారు. తమిళ భాషే కొత్తరూపు సంతరించుకుంది. అట్లా ద్రవిడ ఉద్యమంలో హిందీ వ్యతిరేకత, ఉత్తరాది ఆధిపత్యాన్ని నిలువరించే భావనలు ఊపిరిపోసుకున్నాయి. దక్షిణాది ద్రావిడుల కోసం ప్రత్యేక దేశాన్ని ఏర్పాటుచేయాలనే డిమాండును రామస్వామి చేశారు. పాకిస్థాన్ ఏర్పడినట్లే ద్రవిడస్థాన్ ఆవిర్భవించాలనీ కోరారు. ద్రవిడస్థాన్‌కు మద్దతు ఇవ్వాలని జిన్నాకు విజ్ఞప్తి కూడా చేశారు. జిన్నా దాన్ని తిరస్కరించారు. ఆర్యుల దండయాత్రలు, ద్రవిడుల స్థితిగతులు, కులవ్యవస్థ పుట్టుపూర్వోత్తరాల గురించి రామస్వామి నాయకర్‌తో పాటు 19వ శతాబ్దిలో బ్రిటిషు అధికారులు%–% చరిత్రకారులు%–%భాషా శాస్త్రవేత్తలు వెల్లడించిన అభిప్రాయాలను ఇప్పటి సామాజిక శాస్త్రాల దృష్టితో అంగీకరించటం కష్టం. అయినప్పటికీ వాటి ఆధారంగా తలెత్తిన రాజకీయ ఉద్యమాలను ఇంకా కొనసాగిస్తున్నామని చెప్పుకొనే నేతలు మాత్రం పాత భావాలు పరమసత్యాలన్నట్లే వ్యవహరిస్తున్నారు. సిద్ధాంత భూమికలు లోపభూయిష్టమని తెలిసినా రాజకీయ అవసరాలు ఆ పనిని చేయనివ్వవు. ద్రవిడస్థాన్ డిమాండును పక్కనబెట్టి చూస్తే ఆత్మగౌరవ ఉద్యమం తమిళ సమాజ ముఖచిత్రాన్ని చాలా మార్చివేసింది. మధ్యస్థాయి కులాలకు రాజకీయ ప్రాధాన్యాన్ని కల్పించింది. కింది కులాల్లో రాజకీయ చైతన్యాన్ని తెచ్చింది. పట్టణ పేదల్లో కొత్త ఆశలను చిగురింపచేసింది. తమిళభాష ఆధారంగా ప్రాంతీయ జాతీయవాదాన్ని అభివృద్ధి చేసింది. సంక్షేమ పథకాలను ప్రభుత్వ విధానాల్లో కీలకం చేసింది. విద్యా, ఉద్యోగాల్లో ఏకకుల ఆధిపత్యాన్ని ప్రశ్నించి రిజర్వేషన్ల కల్పనకు గట్టి భూమికను ఏర్పాటు చేసింది. ద్రవిడ ఉద్యమంపై పరిశోధన చేసిన 'రాబర్ట్ ఎల్ హార్డ్‌గ్రేవ్' వీటిపై వివరంగానే రాశారు తమిళనాడులో ఒకప్పటి హిందీ వ్యతిరేకత ఇప్పుడెంత ఉందో స్పష్టంగా చెప్పలేం. అక్కడి ప్రైవేటు పాఠశాలల్లో కూడా హిందీ, సంస్కృతాలను తృతీయ భాషలుగా తీసుకోవటం సర్వసాధారణమైంది. ఇతర ద్రవిడ భాషల పట్ల తమిళనాడులో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారనటానికి దాఖలాల్లేవు. తెలుగు మాతృభాషగా ఉన్నవారు 2011 జనాభా లెక్కల నాటికి 42,34,302 మంది ఉన్నారు. తెలుగు బోధనను తమిళనాడు ప్రభుత్వం లెక్కచేయటం లేదనే ఆరోపణలు చాలానే ఉన్నాయి. ఒక్క తమిళనాడే కాకుండా ఇతర దక్షిణాది రాష్ట్రా ల్లోనూ మూడో భాషగా హిందీ, సంస్కృతాలకే ప్రాధాన్యం పెరుగుతోంది. హిందీ రాష్ట్రాల్లోనైతే దక్షిణాది భాషలకు అక్కడి ప్రభుత్వాలు నామమాత్రపు ప్రాధాన్యాన్ని కూడా ఇవ్వలేదు. నిక్కచ్చిగా చెప్పుకోవాలంటే త్రిభాషా సూత్రం (మాతృభాష%–%ఇంగ్లిషు%–%మరో రాష్ట్ర భాష) విఫలమైంది. విషయగ్రహణ సామర్థ్యం పెంచకుండా మార్పులు చేర్పులతో ఎన్ని త్రిభాషా సూత్రాలు పెట్టినా ఫలితం ఉండదు. త్రిభాషా సూత్రాన్ని పెట్టింది జాతీయ సమైక్యత కోసమే తప్ప గ్రహణ సామర్థ్యాలతో దానికి ఎలాంటి సంబంధం లేదు. నూతన విద్యావిధానంలో హిందీని బలవంతంగా నేర్చుకోవాలనే నిబంధన ఏదీలేదనీ కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. హిందీని తప్పనిసరిగా ఒక అంశంగా నేర్పాలని మొదటి ముసాయిదాలో పెట్టి విమర్శలు రావటంతో తర్వాత తొలగించారు. ఏకభాష ద్వారా రాజకీయ ఐక్యతను, జాతీయభావాన్ని పెంపొందించాలన్న ఆదర్శం స్వాతంత్ర్యోద్యమ కాలంలో బలంగా ఉండేది. ఒకే భాష, ఒకే జాతి అన్నది యూరపు దేశాల్లోని జాతీయవాదానికి ఆధారం. ఏక భాషను అలవర్చి భావసమైక్యతను సాధించటం భారత్‌లో అంత తేలికగా సాధ్యం కాదు. ప్రధాన ప్రాంతీయ భాషలకు సమాన సామర్థ్యముండి, శతాబ్దాల సాహిత్య చరిత్ర కలిగిన పరిస్థితి మనలాగా మరోచోట ఉందని చెప్పలేం! ఈ వాస్తవాన్ని పట్టించుకోకుండా ఒక మతం, ఒక భాష ఆధారంగా ప్రజలందరినీ ఐక్యం చేద్దామని అనుకోవటం అత్యాశే అవుతుంది. ఈ అత్యాశ పెరిగినప్పుడల్లా మన ప్రజాస్వామ్యం గాడి తప్పుతోంది. నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనపై ఆందోళనలు మొదలైన నేపథ్యంలో ఉత్తరాది ఆధిపత్యం గురించి అంబేద్కర్ తన చివరిరోజుల్లో చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికీ చాలా ప్రాధాన్యత ఉంది..

# పట్టుదలతో సాధ్యమే!

ఎండాకాలం పరీక్షల కాలం కట్టకట్టుకుని ఒకేసారి వస్తాయి. ఎండాకాలం అంటే ఉష్ణోగ్రతలు పెరిగే కాలం. పరీక్షల కాలం అంటే ఒత్తిడి పెరిగే సమయం. వీటితో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా పెద్ద సవాళ్లను ఎదుర్కొంటారు. మార్చి 15తో ఇంటర్ పరీక్షలు ముగియనుండగా, 17 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభమై ఈనెల చివరివరకూ కొనసాగుతాయి. పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. అయితే, ఈ రోజుల్లో పరీక్షలు విద్యార్థులపై అత్యధిక ఒత్తిడిని కలిగిస్తున్నాయి. పరీక్షా ఫలితాలు వారి భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్న భావన వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. ఈ ఒత్తిడి వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమాజంలో వున్న పోటీ భావన, ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో టీచర్ల అధిక అంచనాలు ఒత్తిడికి గురిచేస్తున్నాయి. అయితే, సరైన ప్రణాళిక, సమర్థవంతమైన అధ్యయనం, ఆరోగ్య సంరక్షణ ద్వారా ఈ కాలాన్ని సులభంగా ఎదుర్కోవచ్చు. జీవితంలో విజయం సాధించడానికి క్రమశిక్షణ, శ్రమ, ఆత్మవిశ్వాసం అవసరం. మార్కులు తక్కువ వచ్చినవారు, తరగతి గదిలో మొద్దబ్బాయిలుగా ముద్ర పడినవారు జీవితంలో గొప్ప విజయాలు సాధించిన ఉదాహరణలు అనేకం వున్నాయి. విద్య యొక్క వేర్లు చేదుగా వుంటాయి. కానీ, దాని ఫలాలు తీపిగా వుంటాయి. ఈసారి మార్చి మొదటివారం నుంచే ఎండలు, వడగాడ్పుల తీవ్రత కూడా ఎక్కువగానే వుంటుందని నిపుణులు చెబుతున్నారు. వెంటిలేషన్ లేని గదులు, రేకుల షెడ్లలో పరీక్షలు రాసే విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని, ఏమాత్రం అజాగ్రత్త వహించినా వడదెబ్బ బారిన పడే ప్రమాదం వుందని చెబుతున్నారు. దీనికితోడు పిల్లలు ఏం చదవాలి? ఎలా చదవాలి? అన్న టెన్షన్‌తో సరిగ్గా తినలేరు, నిద్రపోలేరు. ఆ తర్వాత కూడా పాస్ అవుతామో, ఫెయిల్ అవుతామోనన్న భయం వారిని వెంటాడుతుంటుంది. తమ పిల్లలు ఉన్నత చదువులు



చదివి, పెద్దపెద్ద ఉద్యోగాలలో స్థిరపడాలని, తాము సాధించలేనిది తమ పిల్లల ద్వారా సాధించాలని కలలుగంటారు తల్లిదండ్రులు. వారి ఆశలను, ఉపాధ్యాయులు మెడకు తగిలించే ర్యాంకుల గుదిబండను మోయలేక, వాటిని నెరవేర్చుతామో లేదోనన్న ఆత్మన్యూనతా భావంతో, క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 'చదువురాని వాడినని దిగులు చెందకు/ ఏమి చదివి పక్షులు పైకెగర గలిగెను/ ఏ చదువు వల్ల చేపపిల్ల ఈద గలిగెను' అంటారో కవి. కార్పొరేట్ స్కూళ్ల ర్యాంకుల మాయాజాలంలో కొట్టుకుపోకుండా తమ బిడ్డల ఆసక్తిని గుర్తించి, ప్రోత్సహించాలి. ఎవరో ఏదో చేశారని, మనవాడూ అదే చెయ్యాలన్న అతి అంచనాలకు పోతే, బిడ్డలపై శక్తికి మించిన భారం మోపినట్లవుతుంది. అదే సమయంలో పరీక్షలకు భయపడాల్సిన పనిలేదు. పరీక్షలు, మార్కులు మాత్రమే మనిషి జీవితాన్ని నిర్ణయించవు. అవి జ్ఞానానికి ఒక అంచనా మాత్రమే. శక్తి మేరకు కృషి చేయడం ముఖ్యం. ప్రతి విజయం–ప్రయత్నించాలనే నిర్ణయంతోనే మొదలవుతుంది. విజయం రాత్రికి రాత్రే లభించదు. 'విజయం సాధించడమే అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు కొనసాగించాలనే పట్టుదలే ముఖ్యం' అంటారు విన్‌స్టన్ చర్చిల్. విద్యార్థులు ర్యాంకులు తెచ్చే యంత్రాలు కాదు. పోటీతత్వం వారిని యాంత్రికంగా మార్చేస్తోంది. చదువొక్కటే కాదు ఆటపాటలతో పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా పెరిగే వాతావరణం కూడా అవసరం. 'మనసు నింపాల్సిన పాత్ర కాదు%ా% రగిలింపజేయాల్సిన నిప్పు' అంటారో కవి. ఇవాళ ఓడినా రేపు గెలుస్తామన్న ఆశను మనసులో రగిలించాలి. అది తమ లక్ష్యం కోసం నిరంతరం శ్రమించేలా, పరితపించేలా చేస్తుంది. ఒకవేళ పరీక్షలలో ఫెయిల్ అయినా నిరుత్సాహపడాల్సిన పనిలేదు. వారికి ఆసక్తి వున్న రంగంలో ప్రోత్సహించాలి. ప్రపంచంలోని ఏ మారుమూలనున్న ఇంట్లోనైనా రాత్రవగానే స్విచ్ వేస్తే%ా% ఎలక్ట్రిక్ బల్బు వెలుగులు విరజిమ్ముతుంది. చిన్నతనంలో మొద్దబ్బాయిగా ముద్రపడి, ఆ తర్వాత గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగిన థామస్ ఆల్వా ఎడిసన్ ఆ బల్బును కనుగొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ నిగూఢంగా గొప్ప శక్తి దాగివుంటుంది. దాన్ని గుర్తించి, వెలికితీయగలిగితే%ా% ప్రతి విద్యార్థీ ఒక ఎడిసన్‌లా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు.

# పౌష్టిక ఆహారం... ఆరోగ్యానికి ప్రయోజనం

-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

-షాద్ నగర్ బైపాస్ రోడ్ లో ఎస్వైఎన్ డ్రైవ్ ఇన్ ప్రారంభించిన అంజయ్య యాదవ్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 09 ప్రజా స్వేచ్ఛ**

పౌష్టికాహారం ఆరోగ్యానికి ప్రయోజనకరమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ బైపాస్ రోడ్ లో ఎస్వైఎన్ డ్రైవ్ ఇన్, ఫుడ్ కోర్ట్, రెస్టారెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సాధించాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. షాద్ నగర్ లో ఎస్వైఎం డ్రైవ్ ఇన్, ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించడం సంతోషకరమని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి మెప్పు పొందాలని కోరారు. స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగడం అభినందనీయమని రెస్టారెంట్ నిర్వాహకుల పనితీరును కొనియాడారు. రానున్న రోజుల్లో రెస్టారెంట్ వ్యాపారంగంలో మరింత రానించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు నటరాజ్, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు




**గణపురం, మార్చి 09 ప్రజా స్వేచ్ఛ**

నూతన వధూవరులను శనివారం బిఆర్ ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో జ గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన రాజేశ్వర్ గౌడ్ రచనలను పరకాల లలిత కన్వెన్షన్ హాల్ జరిగిన పరకాల సన్నీ గౌడ్ సోదరి వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన శ్రీనిక -అఖిల్ లనుబిలి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, నాయకులుఐలోని రాంచంద్రారెడ్డి,మంద అశోక్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,అభి గౌడ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-చెల్పూర్ లో మీసేవ కేంద్రం ప్రారంభం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**గణపురం మార్చి 09 ప్రజా స్వేచ్ఛ**

మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 64 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.64,7,424 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సమన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ 'గ్రూప్స్' ఫలితాల షెడ్యూల్ ఖరారు..




## ఏ రిజల్ట్ ఎప్పుడు వస్తుందంటే..

**హైదరాబాద్:మార్చి 09 ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ లో గ్రూప్-1, 2, 3 పరీక్షల నిర్వహణ ఒక ప్రహసనంలా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వగా పేపర్ లీకేజీల కరాణంగా ఒకసారి, విద్యార్థుల ఐరిస్ తీసుకోకపోవడంతో మరోమారు వాయిదా పడింది. అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఇంకోసార వాయిదా వేశారు. ఇలా వాయిదా పడుతూ వచ్చిన గ్రూప్స్ పరీక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ఠంగా నిర్వమించింది. ఫలితాల షెడ్యూల్( Results Schedule) విడుదల షెడూ?్యల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC ) మార్చి 8న ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం, గ్రూప్-1, గ్రూప్-2, మరియు గ్రూప్-3 పరీక్షల ఫలితాలు ఈ నెలలో విడుదల కానున్నాయి.

గ్రూప్స్ ఫలితాల షెడ్యూల్:

**గ్రూప్-1 ఫలితాలు:**

తేదీ: మార్చి 10, 2025

వివరాలు: గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష (అక్టోబర్ 21-27, 2024లో జరిగింది) యొక్క ప్రొవిజనల్ మార్కులు విడుదల కానున్నాయి. ఈ పరీక్ష 563 పోస్టుల భర్తీ కోసం నిర్వహించబడింది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**గ్రూప్-2 ఫలితాలు:**

తేదీ: మార్చి 11, 2025

వివరాలు: గ్రూప్-2 పరీక్ష (డిసెంబర్ 15-16, 2024లో జరిగింది) జనరల్ ర్యాంకింగ్ జాబితా (GRL ) విడుదల చేయబడుతుంది. ఈ రిక్రూట్‌మెంట్ 783 ఖాళీల కోసం జరిగింది.

**గ్రూప్-3 ఫలితాలు:**

తేదీ: మార్చి 14, 2025

వివరాలు: గ్రూప్-3 పరీక్ష (నవంబర్ 17-18, 2024లో జరిగింది) జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల కానుంది. ఈ రిక్రూట్‌మెంట్ 1,388 పోస్టుల కోసం నిర్వహించబడింది.

ఇతర ఫలితాలు:

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తుది ఫలితాలు: మార్చి 17, 2025

ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు: మార్చి 19, 2025

**ఎక్కడ చూడాలి:**

ఫలితాలు TGPSC అధికారిక వెబ్‌సైట్‌లో ( https://www.tspsc.gov.in) విడుదల చేయబడతాయి.

అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల తర్వాత, ఎంపికైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ లేదా డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఉండవచ్చు (సవరించిన సెలక్షన్ ప్రాసెస్ ప్రకారం ఇంటర్వ్యూలు తొలగించబడినప్పటికీ, తాజా నోటిఫికేషన్‌ను తనిఖీ చేయండి). గ్రూప్-2, గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాల ఆధారంగా తదుపరి దశలు నిర్ణయించబడతాయి.

అభ్యర్థులు తాజా అప్‌డేట్స్ కోసం TGPSC వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా సందర్శించాలి.

# మహిళా శక్తి బస్సులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి!




**హైదరాబాద్:మార్చి 09 ప్రజా స్వేచ్ఛ**


మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ రెడ్డి, శనివారం ఘనంగా ప్రారంభించారు తెలంగాణ ఆర్టీసీలో ఇక నుండి మహిళ సంఘాల బస్సులను నడపనున్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవాళ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్టీసీ బస్సులను ప్రారంభిం చారు. ఆర్టీసీలో మహిళా సంఘాల అద్దె బస్సులకు ఇక నడపనున్నారు. అలాగే, తెలంగాణలో స్వయం సహాయక బృందాలు నిర్వహించనున్న 64 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు కూడా రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణలోని అంగన్ వాడీల్లో 14,000 టీచర్లు, హెల్పర్ల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వం భారీ బహిరంగ సభ నిర్వహించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేసింది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# తెలంగాణ లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టికెట్లు.. డైరెక్ట్ లింక్ ఇదే



**హైదరాబాద్:మార్చి 09 ప్రజా స్వేచ్ఛ**

-రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.

- ఈ పరీక్షల హాల్‌టికెట్లు శుక్రవారం (మార్చి 7) విడుదలకానున్నాయి.

-ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ( www.bse.telangana.gov.in నేడు హాల్ టికెట్లు అందుబాటులో ఉంచనుంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-టెన్త్ పబ్లిక్ పరీక్షల పూర్తి షెడ్యూల్ ఇదే..

-2025 మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష

-2025 మార్చి 22 న సెకెండ్ లాంగ్వేజ్ పరీక్ష

-2025 మార్చి 24 న ఇంగ్లీష్ పరీక్ష

-2025 మార్చి 26 న మ్యాథ్స్ పరీక్ష

-2025 మార్చి 28 న ఫిజికల్ సైన్స్ పరీక్ష

-2025 మార్చి 29 న బయోలాజికల్ సైన్స్ పరీక్ష

- 2025 ఏప్రిల్ 2 న సోషల్ స్టడీస్ పరీక్ష

# స్వర్ణోత్సవ సభలో శ్యాం సుందర్ పుస్తకావిష్కరణ


**వనపర్తి.ప్రజా స్వేచ్ఛ 09.జిల్లా ప్రతినిధి. వనపర్తి.**



తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ధర్మ పీఠం స్వర్ణోత్సవం సభలో, వనపర్తి పట్టణానికి చెందిన డా.బైరోజు శ్యాం సుందర్ పరిశోధనా గ్రంధాన్ని మాజీ శాసనసభ సభాపతి, యంయల్ సి సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారు. ఆదివారం హైదారాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సభలు జరిగాయి. ఈనాటి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 2015 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి పట్టాను పొందిన డా.శ్యాం సుందర్ సిద్ధాంత గ్రంధాన్ని ఆవిష్కరణ చేశారు. విశ్వకర్మ సంస్కృతి సాంప్రదాయానికి సంబంధించి సాహిత్యం ఎంతో ఉందని దానిపై మరిన్ని పరిశోధనలు రావాలని మధుసూదనాచారి సాహితీ వేత్తలను కోరారు. ఈనాటి కార్యక్రమంలో సభాపతి డా.త్రిమూర్తుల గౌరీ శంకర్, లాలుకోట వెంకటాచారి, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు డా.శ్యాం సుందర్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో సత్కరించారు. డా.శ్యాం సుందర్ ను సన్మానించడం పట్ల వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ప్రతినిధులు జనజ్వాల, బండారు శ్రీనివాస్, నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వివాహ వేడుక శుభకార్యము లో పాల్గొన్న అడ్డాకుల మండల మాజీ జెడ్పిటీసి ఎన్.రాజశేఖర్ రెడ్డి

**అడ్డాకుల. ప్రజా స్వేచ్ఛ 09. జిల్లా ప్రతినిధి. వనపర్తి.**



అడ్డాకుల మండల కేంద్రంలో, మండల కేంద్రానికి చెందిన అడ్డాకుల మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు & బిఆర్ఎస్ అడ్డాకుల టౌన్ యూత్ ప్రెసిడెంట్ యం.మహేష్ యాదవ్ సోదరుడు వివాహ కార్యాక్రమంలో, పవన్ కుమార్ యాదవ్ – హరిత ల వివాహ మహొత్సవ వేడుక శుభకార్యానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపిన అడ్డాకుల మండల మాజీ జెడ్పిటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి దంపతులు. ఈ వివాహ వేడుక కార్యక్రమంలో, మూసాపేట మాజీ జెడ్పిటీసి ఇంద్రయ్య సాగర్ , అడ్డాకుల మండల సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, రాజు గౌడ్, అడ్డాకుల మండల బారాస పార్టీ అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, జడ్పీ మాజీ కో ఆప్షన్ పొన్నకల్ మహిమూద్, మాజీ ప్రజా ప్రతినిధులు చంద్రయ్య సాగర్, శ్రీకాంత్, ఆంజనేయులు సాగర్, నాయకులు శ్రీనివాసులు, యుగంధర్ రెడ్డి, గట్టు తిమ్మన్న, రఫీ, కావలి నాగరాజు, జాజాల రాజేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భీమ్ రెడ్డి,చక్రధర్ రెడ్డి, ఎలుసరి బాలరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, జహంగీర్ గోరి, రమేష్, ఆయా గ్రామాల నాయకులు, యువ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం (2005) ను నీరుగారుస్తున్న ప్రభుత్వం

-రాష్ట్ర కమీషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలి

--ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి

**ప్రజా స్వేచ్ఛ మార్చి 09 హైదరాబాద్ ప్రతినిధి**



సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషన్ ను తక్షణమే నియామించాలని ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సైదాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (2005) రాష్ట్ర కమిషన్ పదవికాలం ముగిసి రెండు సంవత్సరాలవుతున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహారిస్తోందని దీంతో చట్టం నిరుగారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కమిషన్ ఏర్పాటు చేయకపోవడంతో దరఖాస్తులు వేళల్లో పెండింగ్ లో ఉన్నాయన్నారు.సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు దరఖాస్తు దారులు కోరిన సమాచారాన్ని గడువులోపల సమాచారాన్ని అందిచడంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందన్నారు.ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందకపోవడంతో చట్టం పై ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందన్నారు.చట్టాన్ని పక్కాగా, పారదర్శకంగా అమలు అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా కమిషన్ ఏర్పాటు చేయకపోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని,సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్నటువంటి వజ్రాయుధం లాంటి చట్టాన్ని ప్రజలకు చట్టంపై నమ్మకం కలిగేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**మేడి హరికృష్ణప్రజా స్వేచ్ఛ**



నేటి వాస్తవాలు మార్చి 09 రామన్నపేట ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన కట్టంగూరు సోమమ్మ కూతురు రాములమ్మ అనే తల్లి బిడ్డలు గత కొద్దిరోజుల నుండి ఏ పని చేయలేక నడవలేని స్థితిలో ఉన్న కుటుంబానికి ఆదివారం ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని కుటుంబాలలో పెద్ద దిక్కు కోల్పోయిన వారి పరిస్థితిని గమనించి వారికి కనీసం 15 రోజులన్న వారికి కడుపునిండా అన్నం నింపే ప్రయత్నమే మా ఆసరా సంస్థ నిరంతరం కొనసాగిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త వేముల సైదులు , మంద మనోజ్, సింగారం శ్రీనివాసులు ,అనసూర్య , భవ్య శ్రీ, పూజా, గుండు శంకరమ్మ , చిల్లా మధురవేణి పారిజాత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ గ్రీన్ హెూటల్ ను ప్రారంభించిన ఎస్ఐ యుగేందర్ గౌడ్

-ఫ్యామిలీ రెస్టారెంట్ లో అన్ని వసతులు కలవు



**ప్రజా స్వేచ్ఛ మార్చి 09 వలిగొండ (ప్రతినిధి)**

మండల పరిధిలోని నాగారం గ్రామ సమీపంలోని చిట్యాల – భువనగిరి హైవే రోడ్డులో, ప్రోపరేటర్ ఎండి సజ్జు , ఎండి మజీద్ అలీ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా రాయల్ గ్రీన్ ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్లోను, స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్, ప్రారంభించారు ఈ సందర్భంగా మజీద్అలీ మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు అన్ని వసతులతో అందుబాటులో ఉండే విధంగా మంచివాతావరణంలో,రాయల్ గ్రీన్ రెస్టారెంట్ ప్రారంభించామని అన్నారు ఫ్యామిలీ సెక్షన్ కు సపరేట్ గా ఉండే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు, రంజాన్ స్పెషల్ సందర్భంగా మా హెూటల్లో ఈరోజు నుండి హలీమ్ లభిస్తుందని ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మండల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో.గ్రామ పెద్దలు బెలిదే నాగేశ్వర్, పోలు నాగయ్య గౌడ్, వంగాల అశోక్ గౌడ్,కళ్లెం మారయ్య, పలుసం రాజు, పూసుకురి లింగం పాల్గొన్నారు

# రేవల్లి మండల అధ్యక్షునికి మాజీ మంత్రి పరామర్శ



**వనపర్తి. ప్రజా స్వేచ్ఛ 09. జిల్లా ప్రతినిధి. వనపర్తి.**

వనపర్తి జిల్లా, రేవల్లి మండల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నేత రఘురామరావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో మెరగైన చికిత్స తీసుకుంటున్నాడు. ఇట్టి విషయం తెలుసుకొన్న, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హుటా హుటిన, ఓమిని హాస్పిటల్ (కూకట్ పల్లి) రఘు రామారావు ని చికిత్స తీసుకుంటున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

# మిత్రుని కుటుంబానికి సహాయం చేసిన టెన్త్ బ్యాచ్

**ప్రజా స్వేచ్ఛ మార్చు 09 వలిగొండ ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్లపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీను గౌడ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. శ్రీను గౌడ్ వలిగొండ హైస్కూల్ లో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను వ్యవసాయం చేసేవారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లల చదువు కోసం వలిగొండ హైస్కూల్ టెన్త్ బ్యాచ్ 1999 - 2000 కి చెందిన మిత్రులందరూ కలిసి మొత్తం రూ. 61,000 రూపాయలు ఈ ఆది వారం రోజు న అందజేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ హైస్కూల్ మిత్రులు సయ్యద్ సలీమ్ పాష, ఏడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసుల సంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వడ్డేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని వెంకటెశ్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ

**ప్రజా స్వేచ్ఛ మార్చి 09 రామన్నపేట ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విగ్రహ దాత మాజీ ఎంపీటీసీ వనం హర్షిని చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిగిరెడ్డి మల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి జింకల ప్రభాకర్ గంగుల కృష్ణారెడ్డి పున్న రమేష్ వనం నరసింహ గోదాస్ పృథ్వీరాజ్ మేడి రవి చంద్ర గుత్తా నర్సిరెడ్డి తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాడుగుల జ్యోతి మహమ్మద్ అక్రం మొహమ్మద్ నాసర్ కేశవ్ దాస్ వెంకటేశం కోట సుధాకర్ జల్లా వెంకటేశం రాయిని రమేష్ ఆముద లక్ష్మణ్ వనం సుధాకర్ బొడ్డు సురేందర్ బొడ్డు శంకరయ్య కొమ్ముశేఖర్ గొలుసుల ప్రసాద్ మోటి రమేష్ మొహమ్మద్ అజార్ లవరం సాయి కేశవ్ దాస్ ఉదయ్ బట్టే సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

# మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల జోరు..

### అతివలు మెచ్చినవి ఇవే..!


ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /MV2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటర్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్‌ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి.ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ



స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది.హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ.1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు.నియో ఎస్ఎక్స్ ఎట్రాన్స్ ఈవీ స్కూటర్ రూ. 73,999 (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంటుంది. ఈ ఈవీని 47 కి.మీ/గం గరిష్ట వేగంతో పాటు 1.8 కేడబ్ల్యూహెచ్ లిథియం అయాన్ బ్యాటరీతో సమర్థవంతమైన ఎలక్ట్రిక్ స్కూటర్‌గా పరిగణిస్తారు. ఈ స్కూటర్ 85-101 కి.మీ పరిధిని అందిస్తుంది.ఒడిస్సే స్నాప్ స్కూటర్ ధర రూ. 79,999 (ఎక్స్-షోరూమ్). సొగసైన డిజైన్, వాటర్ ప్రూఫ్ బ్యాటరీ, వల్ల పట్టణ ప్రయాణానికి అనువుగా ఉంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అలాగే ఈ స్కూటర్‌ను నాలుగు గంటల్లో పూర్తిగా రీఛార్జ్ చేయవచ్చు. ఏదైనా ప్రామాణిక 3-పిన్ ప్లగ్‌తో అనుకూలత కారణంగా ఛార్జింగ్ సులభం.

# సామ్‌సంగ్ ఎస్23 ఫోన్‌పై బంపర్ ఆఫర్..

**- ఏకంగా రూ.50 వేల తగ్గింపు**



ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేసే వారిని వారి బడ్జెట్ కొంత ఆలోచనల్లో పడేస్తుంది. ఇలాంటి వారు సామ్‌సంగ్ సూపర్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపును ప్రకటించింది. ఏకంగా ఈ ఫోన్‌పై రూ. 50,000 వరకు తగ్గింపు ఆఫర్ చేస్తున్నారు. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్ అసలు ధర రూ.95,999గా ఉంది. ఈ ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో 56 శాతం భారీ తగ్గింపు తర్వాత కేవలం రూ.41,999కే లభిస్తుంది. అంటే దాదాపు సగం ధరకే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. అలాగే సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్‌ను ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే 5 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్ కార్డులపై రూ. 750 వరకు అదనపు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. అలాగే మీరు మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను మార్చుకున్నప్పుడు దాదాపు రూ.39,150 వరకు తగ్గింపు వస్తుంది. మీ పాత ఫోన్‌పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ రూ.15,000 ఎక్స్ఛేంజ్ వాల్యూ కడితే ఈ ఫోన్‌ను కేవలం రూ.26,999కే పొందవచ్చు.

# బంగారం కొనాలా.. ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతీయులకు బంగారంపై మక్కువ ఎక్కువ. పెట్టుబడుల కోసమే కాకుండా శుభకార్యాలు, పండుగలు, ఇతర పర్వదినాల్లో కూడా బంగారం కొనుగోళ్లపై మక్కువ చూపుతుంటారు. ఇలాంటి వారికి నిత్యం బంగార ధరలపై దృష్టి పెట్టాలి. హెచ్చుతగ్గులపై స్పష్టమైన అంచనాలతో బంగారంపై పెట్టుబడి పెడితే మంచి లాభాలు కళ్ల చూడొచ్చు. ప్రస్తుతం భారత్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87710గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల



బంగారం ధర రూ.80400గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.99,100కు చేరింది

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (24కే, 22కే) ఇవే..**

న్యూఢిల్లీ: రూ.87,860బీ రూ.8,055
ముంబై: రూ.8,771బీ రూ.8,040
కోల్‌కతా: రూ.8,771బీ రూ.8,040
చెన్నై: రూ.86,220బీ రూ.79,035
బెంగళూరు: రూ.86,040 బీ రూ.78,870
హైదరాబాద్: 86,110బీ రూ.78,934
అహ్మదాబాద్: రూ.86,090బీ రూ.78,916
పూణె: రూ.85,970బీ రూ.78,806బీ

## స్పోర్ట్స్

# చాంపియన్స్ ట్రోఫీ ఆసక్తికర విషయాలు ఇవే.. 1998 నుంచి విజేతల వివరాలు..!

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి 1998లో ప్రవేశపెట్టిన వన్డే ఇంటర్‌నేషనల్ నాకౌట్ టోర్నీ. దీన్ని గతంలో ఐసీసీ నాకౌట్ టోర్నీగా పిలిచేవారు. ఈ టోర్నీని మొదట 1998లో బంగ్లాదేశ్‌లో విల్స్ ఇంటర్నేషనల్ కప్ పేరుతో నిర్వహించారు. ఈ టోర్నీని తర్వాత ఐసీసీ నాకౌట్ టోర్నీగా మార్చారు. 2002 నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీగా మరోసారి పేరు మార్పు చేశారు. ఈ టోర్నీలో ఎనిమిది అగ్రశ్రేణి జట్లు మాత్రమే చేర్చారు. ఇందుకు సంబంధించి 2009లో రూల్స్‌ని ప్రవేశపెట్టారు. 2017 చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీ జరిగింది. ఆ తర్వాత ఈ ఐసీసీ టోర్నీని నిలిపివేశారు. 2021లో చాంపియన్స్ ట్రోఫీని 2025లో పాకిస్తాన్, 2029లో భారత్‌లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు ఐసీసీ ప్రకటించింది.

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆసక్తికర విషయాలు ఇవే..
ఆస్ట్రేలియా 2006, 2009లో రెండుసార్లు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. భారత్ సైతం 2002లో శ్రీలంకతో సంయుక్త విజేతగా నిలువగా.. 2013లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది టైటిల్‌ను గెలిచింది.

-2002లో ఫైనల్‌లో వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దు కావడంతో భారత్-శ్రీలంక జట్లు సంయుక్త విజేతలుగా నిలిచాయి.




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. 2025 మార్చి 5న దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 6 వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది.

-ఇక చాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగుల ఛేజింగ్ రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉన్నది. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో 352 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. 5 వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసి రికార్డు నెలకొల్పింది.

అత్యధిక వ్యక్తిగత స్కోర్ రికార్డు ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ పేరిట ఉన్నది. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 గ్రూప్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 177 పరుగులు చేశాడు.

-భారత్ వరుసగా మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరుకుంది. 2013, 2017, 2025లో వరుసగా మూడోసారి ఫైనల్స్‌కు అర్హత సాధించింది.

# హాఫ్ సెంచరీతో చెలరేగిన రోహిత్.. కట్‌చేస్తే.. ధోని రికార్డ్ బ్రేక్..




ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన అర్ధ సెంచరీతో అలరించాడు. ఈ టోర్నీలో తొలి హాఫ్ సెంచరీ నమోదు చేసి, ఫైనల్ పోరులో సత్తా చాటాడు. శుభ్‌మాన్ గిల్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన రోహిత్, పరుగుల వేటలో భారత్‌కు గట్టి పునాది వేశాడు.టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 251 పరుగులు సాధించింది. డారిల్ మిచెల్ 63 పరుగులు చేయగా, ఆల్ రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ 40 బంతుల్లో 53 పరుగులు చేశాడు.దీనికి ప్రతిస్పందనగా, భారత జట్టు తమ ఇన్నింగ్స్‌ను వేగంగా ఆరంభించింది. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ కివీస్ బౌలర్లను అత్యంత చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రోహిత్ న్యూజిలాండ్ పేసర్లను ఎదుర్కొని, మైదానంలోని అన్ని ప్రాంతాలకు బంతిని తరలించాడు. చివరికి అతను అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. వన్డేల్లో న్యూజిలాండ్‌పై యాభైకి పైగా స్కోర్‌లలో ఎంఎస్ ధోని రికార్డును బద్దలు కొట్టాడు. ఇది వన్డే క్రికెట్‌లో కివీస్‌పై రోహిత్ చేసిన 8 సార్లు ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు నమోదు చేశాడు. తద్వారా, అతను ఎంఎస్ ధోని రికార్డును అధిగమించాడు. ఎందుకంటే భారత మాజీ కెప్టెన్ న్యూజిలాండ్‌పై 7సార్లు ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు నమోదు చేశాడు.

# మ్యాజిక్ డెలివరీతో రచిన్‌కు మెంటలెక్కించిన కుల్దీప్.. వైరల్ వీడియో చూశారా?

టోర్నమెంట్ నాకౌట్ దశల్లో వికెట్లు తీయకపోవడంతో విమర్శలు ఎదుర్కొన టీమిండియా లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ కుల్దీప్ యాదవ్.. స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. ఈ ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్ తన పాత శైలిలో 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో రెచ్చిపోయాడు. టీమిండియాకు అతిపెద్ద వికెట్లలో ఒకదాన్ని అందించాడు.కాగా, దుబాయ్ వేదికగా జరగుతోన్న ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టుకు విల్ యంగ్, రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా బరిలోకి దిగారు. తొలి వికెట్‌కు అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో వీరు



మంచి ఆరంభం ఇచ్చారు.అయితే, ఇన్నింగ్స్ 11వ ఓవర్లో కుల్దీప్ యాదవ్ కివీస్ ఓపెనర్ రచిన్ రవీంద్రను ఆశ్చర్యపరిచాడు. ఆ ఓవర్ మొదటి డెలివరీలో, కుల్దీప్ ఒక మంచి లెంగ్త్ బంతిని బౌల్ చేశాడు. అది గూగ్లీగా ఉంది. రవీంద్ర ఆ డెలివరీని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాడు. బ్యాట్‌కు రచిన్‌కు మధ్య ఉన్న గ్యాప్ గుండా వెళ్లి ఆఫ్ స్టంప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో కుల్దీప్ ఆనందంతో గెంతులేశాడు. టీమిండియాకు 2వ వికెట్‌ను అందించాడు. రవీంద్ర గొప్ప ఫామ్‌లో ఉన్నందున భారత జట్టుకు పెద్ద ముప్పుగా మారేవాడు. కివీస్ బ్యాటర్ గత మూడు మ్యాచ్‌లలో రెండు సెంచరీలు చేశాడు. అతను ఎక్కువసేపు బ్యాటింగ్ చేసి ఉంటే రోహిత్ శర్మ సేనకు ఆటను దూరం చేసేవాడు.



# మత్తెక్కిస్తున్న టిల్లుగాడి గర్ల్ ఫ్రెండ్..

## నేహా శెట్టి లేటెస్ట్ గ్లామరస్ ఫోటోస్

టాలీవుడ్ లో సూపర్ హిట్ గా నిలిచిన సినిమాల్లో డీజే టిల్లు సినిమా ఒకటి. యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అదే రేంజ్ లో పాపులర్ అయ్యింది క్రేజీ బ్యూటీ నేహా శెట్టితన అందంతో క్యూట్ నెస్ తో ప్రేక్షకులను అలరించింది ఈ భామ. పూరిజగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరి హీరోగా వచ్చిన మెహబూబా సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది నేహా శెట్టి.సందీప్ కిషన్ హీరోగా వచ్చిన గల్లీ రౌడీ మూవీలో హీరోయిన్ గా చేసిన ఈ బ్యూటీ ఆ సినిమా తర్వాత అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లో చిన్న పాత్రలో నటించింది. ఇక డీజే టిల్లు సినిమాతో ఈ బ్యూటీకి కావాల్సినంత క్రేజ్ వచ్చింది.డీజే టిల్లు సినిమా తర్వాత ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసింది కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. డాన్ తో ఈ అమ్మడికి ఆఫర్స్ కరువయ్యాయి. ప్రస్తుతం నేహా శెట్టి స్పీడ్ తగ్గించింది. కాగా పవన్ కళ్యాణ్ సినిమాలో స్పెషల్ సాంగ్ చేస్తుందని టాక్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో గ్లామర్ ఎటాక్ తో ఫాలోవర్స్ ని ఆకట్టుకుంటుంది నేహా శెట్టి. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ వయ్యారి భామ. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది.




# SSMB 29 షూటింగ్ నుంచి మహేశ్ బాబు వీడియో లీక్

దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి , సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఈ సినిమా వస్తుండటంతో పాటు మహేశ్ – రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిషాలో శరవేగంగా జరుపుకుంటుంది. అయితే ఈ షూటింగ్‌కి సంబంధించి ఒక వీడియో ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. మహేశ్ బాబు నడుచుకుంటూ వచ్చి వీల్ చైర్‌లో ఉన్న అతడిముందు మోకాలిపై ఉన్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే వీడియో లీక్ అవ్వడంపై రాజమౌళి సీరియస్ అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి ఎటువంటి లీక్‌లు నటులు బయటపెట్టవద్దని అగ్రిమెంట్ తీసుకున్న రాజమౌళి ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది.

# ఈ అందానికి కలిసిరాని అదృష్టం..

కన్నడలో ఆమె టాప్ హీరోయిన్. కర్ణాటకలోని తుమకూరు ప్రాంతంలో పుట్టి పెరిగిన ఈ బ్యూటీ.. మొదట్లో బుల్లితెరపైకి అడుగుపెట్టింది. పలు డ్యాన్స్ షోలలో పాల్గొని.. 2014లో మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీలలో రన్నరప్ గా నిలిచింది. ఇంతకీ ఈ వయ్యారిని గుర్తుపట్టారా.. ?ఆ హీరోయిన్ మరెవరో కాదు.. ఆషికా రంగనాథ్. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. క్రేజీ బాయ్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఆషికా.. ఆ తర్వాత రాంబో 2 సినిమాతో తొలి హిట్ ఖాతాలో వేసుకుంది.ఆ తర్వాత కన్నడలో మదగజ, అవతార పురుష, గరుడ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. అతి తక్కువ సమయంలో ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అలాగే పలు స్టార్ హీరోల సినిమాల్లో క్యామియో రోల్స్ తో అలరించింది.ఇక తమిళంలోకి తెరంగేట్రం చేసిన ఈ వయ్యారి.. కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కావడంతో ఆషికాకు అంతగా గుర్తింపు రాలేదు.ఆ తర్వాత అక్కినేని నాగార్జున నటించిన నా సామిరంగ సినిమాతో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ మూవీ హిట్టయ్యింది. అలాగే ఆషికా నటనకు మంచి మార్కులే పడ్డాయి. కానీ తెలుగులో ఆఫర్స్ మాత్రం రావడంలేదు.





# పెళ్లి కూతురు గెటప్‌లో సమంత రెండో పెళ్లికి రెడీ అయిందా?

టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అందంతో ఈ భామ అందరి మనస్సులని కొల్లగొడుతూ ఉంటుంది. సమంత.. నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకొని అతని నుండి విడిపోయి ఇప్పుడు సోలోగా ఉంటుంది. నాగచైతన్యకు విడాకులిచ్చిన తర్వాత మయోసైటిస్ కు గురైన సమంత సినిమాలకు కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే అంత పెద్ద వ్యాధిని కూడా ధైర్యంగా ఎదుర్కొన్న సమంత గెలిచింది. మయోసైటిస్ నుండి కోలుకున్న తర్వాత తిరిగి సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తుంది. హైదరాబాద్ లో నివసించడం కూడా చాలావరకు తగ్గించి ముంబయిలోనే ఎక్కువగా నివసిస్తోంది.ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.ఇదే సమయంలో సమంత చాలాకాలం తర్వాత మా ఇంటి బంగారం సినిమాతో సమంత తెలుగులో రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది..ఈ సినిమాకు సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తుండడం విశేషం..సమంత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనుండటంతో ఆమె అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే సమంత ఎప్పటికప్పుడు తనకి సంబంధించిన క్యూట్ పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా సమంత బ్రైడల్ లుక్ పిక్స్ షేర్ చేసింది. ఈ పిక్స్ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. నార్త్ సైడ్ పెళ్లి కూతురి మాదిరిగా కనిపిస్తున్న సమంతని చూసి ఈ అమ్మడు రెండో పెళ్లి చేసుకోబోతుందా, అందుకే ఇలాంటి హింట్ ఇచ్చిందా అని ముచ్చటించుకుంటున్నారు. ఏది ఏమైన సమంత క్యూట్ లుక్స్ ప్రతి ఒక్కరి మనసులని దోచుకుంటున్నాయి. బాలీవుడ్ దర్శకుడు బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో సమంత రిలేషన్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నా దీనిపై క్లారిటీ రావడం లేదు. ఇటీవల వీరిద్దరు కలిసి చెట్టాపట్టాలు వేస్తున్నారు. మరి కొద్ది నెలలోనే వీరు పెళ్లి చేసుకోనున్నారనే టాక్ నడుస్తుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492